క్లుప్తంగా

చాడ కిషన్‌రెడ్డి ఇంటింటి ప్రచారం



ప్రచారం చేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలపించాలని కోరుతూ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి సోమవారం నల్లగొండ పట్టణంలోని 48వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యామ కవిత దయాకర్, నాంపల్లి మనోహర్, కట్ట శ్రీనివాస్, పంతంగి లింగయ్య, పగిళ్ల రాము తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థికి చేయూత



చెక్కు అందజేస్తున్న ఎలిశాల రవిప్రసాద్

నల్లగొండ టూటౌన్ : అనుముల మండలం అన్నారం గ్రామానికి చెందిన విద్యార్థి గార్లపాటి భరత్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఫీజు కట్టడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతుండడంతో సోమవారం వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ ఎలిశాల రవిప్రసాద్ రూ. 35 వేల చెక్కును అందజేశారు. ఎలిశాల శరత్‌చంద్ర, యామ దయాకర్, ఎలిశాల వెంకటేశ్వర్లు, పారేపల్లి భరత్, బొమ్మపాల గిరిబాబు, మద్ది కరుణాకర్, మారేపల్లి అర్జున్ పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న సమితి సభ్యులు

నల్లగొండ రూరల్ : భక్తాంజనేయ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం ఆర్జాలబావిలో మున్సిపల్ కార్మికులకు దుస్తులు అందజేశారు. భక్తాంజనేయ సేవా సమితి అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాసశర్మ, నాగశ్రీ, గణేశ్, నర్సింహ, ,శైలజ, సుజాత, సావిత్రి, మంజుల, భారతమ్మ, సంధ్య, అండాలు, మహేష్ పాల్గొన్నారు.

ఒక్కసారి ఓటు వేసి గెలిపించండి



మాట్లాడుతున్న పిల్లి రామరాజు

నల్లగొండ రూరల్ : బహుజనులు అంతా కలిసి తనకు ఒక్కసారి ఓటు వేసి గెలిపించాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజుయాదవ్ కోరారు. సోమవారం నల్లగొండ మండలంలోని ఖాజీరామారం, చిన్న సూరారం, చందనపల్లి, పెద్ద సూరారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. సింహం గుర్తుపై ఓటు వేయాలని కోరారు. రాములు, శ్రీను, మల్లయ్య, శ్రీకాంత్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో విఫలం



మాడుగులపల్లిలో ప్రజలకు అభివాదం చేస్తున్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండలో ప్రచారం చేస్తున్న కోమటిరెడ్డి సబిత

- నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ): గత ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం తిప్పర్తి మండలంలోని సర్వారం, సిలార్‌మియాగూడెం, గంగన్నపాలెం, రాజుపేట, జొన్నగడ్డలగూడెం, రామలింగాలగూడెం, కాశివారిగూడెం, అంతయ్యగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో ఏ ఒక్క పేద వారికి కూడా ఇళ్లు కట్టించలేదన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయనుకున్న నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదన్నారు. బీఆర్ఎస్ మాటలు ఇంకా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. తాను గెలిచిన వెంటనే ప్రతి గ్రామంలో పేద వారికి ఇళ్లు కట్టిస్తానన్నారు. ఆరు సంక్షేమ పథకాలను వెంటనే అమలు చేస్తామన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాశం రాంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, జూకూరి రమేష్, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి సతీమణి సబిత ప్రచారం

నల్లగొండ: నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ వెంకట్‌రెడ్డి సతీమణి సబిత సోమవారం నల్లగొండ పట్టణంలోని 41, 32, 17వ వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. మేరెడ్డి నరేందర్‌రెడ్డి, కేసాని వేణుగోపాల్‌రెడ్డి, కేసాని కవిత, బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, నల్లగొండ పట్టణ మహిళా విభాగం అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, సూరెడ్డి సరస్వతి, జానకమ్మ, సుజాత, ప్రీతి ప్రశాంత్, స్వాతి, మౌనిక, మాధవి, ఉమా, హరిత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని దోపిడీ చేసిన కల్వకుంట్ల కుటుంబం

మాడుగులపల్లి : రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం, అనుచరగణం దోపిడీ చేసిందని నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. మాడుగులపల్లి మండల కేంద్రం, ఇందుగుల, చెరువుపల్లి, దాచారం, కొత్తగూడెం గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగులను కేసీఆర్ నిండా ముంచారని మండిపడ్డారు. దళితుడిని సీఎం చేస్తానని, పేద దళితులకు మూడెకరాల భూమి ఇస్తానన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. 70 నుంచి 80 సీట్లతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాబోతోందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఏడాదిలో 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఆరు గ్యారంటీలను అమలు చేసి పేదల జీవితాల్లో వెలుగులు నింపుతామన్నారు. బీఆర్ఎస్ మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని, ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. తిప్పర్తి, మాడుగులపల్లి జెడ్పీటీసీలు పాశం రాంరెడ్డి, పుల్లెంల సైదులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు కల్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎరుకల వెంకన్న, మారెడ్డి వెంకట్‌రెడ్డి, వడ్డే సైదిరెడ్డి, శశిధర్ రెడ్డి, ఆరూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



'నకిరేకల్ నియోజకవర్గానికి గడిచిన నాలుగున్నరేళ్లలో సుమారు రూ.1000 కోట్ల పైచిలుకు నిధులు తెచ్చి అన్నిరంగాల్లో అభివృద్ధికి బాటలు వేశా. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డిల సహకారంతో సాగు నీటి ప్రాజెక్టులు తెచ్చా. ఇప్పటికే నకిరేకల్ రూపురేఖలు మారాయి. నేను చేసిన అభివృద్ధి పనులతోపాటు, బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలతో మరోసారి నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపించబోతున్నారు. నకిరేకల్‌లో మళ్లీ నాదే విజయం' అని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య అన్నారు. 'సాక్షి'తో ఆయన మాట్లాడారు. - నకిరేకల్

అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా

- నకిరేకల్‌లో మళ్లీ నాదే విజయం
- రూ.1000 కోట్లపైనే నిధులు తెచ్చా
- అమ్మనబోలును కొత్త మండలంగా ఏర్పాటు చేశా
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య

నేను చేసిన అభివృద్ధి పనులతో ప్రజల్లో నమ్మకం, విశ్వాసం పెరిగింది. మళ్లీ చిరుమర్తి లింగయ్య ఉంటేనే పెండింగ్‌లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తాడు అని ప్రజలు నమ్ముతున్నారు. దీంతో నా గెలుపు సునాయాసం కాబోతుంది. కేసీఆర్ పదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగింది. ప్రతి ఇంట్లో అందని స్కీంలేదు.

ప్రతి ఎకరాకు నీరు అందించాలని...

నకిరేకల్ నియోజకవర్గంలోని పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 100 పడకల వైద్యశాల తెచ్చా. అయిటిపాముల లిఫ్ట్, ఉదయ సముద్రం ప్రాజెక్టు, పిలాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వ నిర్మాణ పనులు చేపట్టాం. ప్రతి ఎకరాకు సాగు నీరు అందించాలనే సంకల్పంతో వేల కోట్ల నిధులు తెచ్చి ఖర్చు పెడుతున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో హెల్త్ సబ్ సెంటర్లకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయించా. కొత్తగా గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా పాలన అందిస్తున్నాం.

మౌలిక వసతులు కల్పించా

నా హయంలో నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు గ్రామాన్ని కొత్త మండలంగా ఏర్పాటు చేశాం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో లింక్ రోడ్లను బీటీ రోడ్లుగా మార్చా. కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించా.

సీఎం దత్తత తీసుకుంటా అన్నారు

ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచాక తుది దశలో ఉన్న బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్టులను పూర్తి చేయిస్తా. నకిరేకల్‌ను సీఎం కేసీఆర్ దత్తత తీసుకుంటా అని చెప్పారు. ఒక రోల్ మోడల్‌గా నకిరేకల్‌ను అభివృద్ధి చేస్తా. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటున్న. నన్ను మరోసారి గెలిపిస్తారనే విశ్వాసం , నమ్మకం ఉంది.

కార్తీక పౌర్ణమి వేడుకలు



రామకోటి ఆలయంలో పూజలో పాల్గొన్న భక్తులు

రామగిరి(నల్లగొండ): కార్తీక పౌర్ణమి వేడుకలను నల్లగొండ పట్టణంలోని పానగల్లు ఛాయా సోమేశ్వరాలయం, రామకోటి ఆలయాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులతో ఆలయాలు పోటెత్తాయి.

జీఓ చూపిస్తే ఎన్నికల నుంచి తప్పుకుంటా

నకిరేకల్ : అయిటిపాముల లిఫ్టును కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం తెచ్చినట్లు అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నాడని, ఆయన తెచ్చినట్లు జీఓ కాపీ చూపిస్తే తాను ఎన్నికల నుంచి తప్పుకుంటానని, జీఓ కాపీ చూపించకుంటే ఆయన విత్ డ్రా చేసుకోవాలని నకిరేకల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య సవాలు విసరారు. నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో లింగయ్య ప్రసగించారు. ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, చెరుకు సుధాకర్, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్, వైఎస్ ఎంపీపీ గోర్ల సరితవీరయ్య, తంజనేయులు, శేఖర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మహిందర్‌రెడ్డి పాల్గొన్నారు.



నకిరేకల్ : కడపర్తిలో మాట్లాడుతున్న చిరుమర్తి

కట్టంగూర్ : ముత్యాలమ్మగూడెం జీపీ పరిధి బిల్లంకానిగూడెంలో చిరుమర్తి లింగయ్య ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఏడుకొండలు, జెడ్పీటీసీ బలరాములు తదితరులున్నారు.

ప్రజా సంక్షేమమే కమ్యూనిస్టుల లక్ష్యం



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వీరయ్య

నల్లగొండ టౌన్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పోరాటాలు నిర్వహిస్తున్నామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎస్.వీరయ్య అన్నారు. సీపీఎం నల్లగొండ అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి గెలుపును కాంక్షిస్తూ సోమవారం నల్లగొండ పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ పేదలకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమే అన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, గిరిజన, మైనార్టీల హక్కుల కోసం పోరాడే పార్టీ సీపీఎం అన్నారు. ప్రజా సమస్యలపై గళమెత్తి మాట్లాడే సీపీఎం అభ్యర్థి సుధాకర్‌రెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సయ్యద్ హాషం, పాలడుగు నాగార్జున, ఎం.ప్రభావతి, ఎండీ. సలీం, నన్నూరి వెంకటరమణారెడ్డి, పుచ్చకాయల నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, షేక్ మహబూబ్‌అలీ, నలపరాజు సైదులు, మన్నెం భిక్షం, కందుల సైదులు, పుల్లెంల శ్రీకర్, దేవిరెడ్డి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు తగవు

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంపై నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి, బీఆర్ఎస్ నేతలు నిరాధార, అసత్య ఆరోపణలు చేయడం తగదని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నేత పున్న కైలాష్ నేత అన్నారు. నకిరేకల్‌లో వీరేశం క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిరేకల్‌లో వీరేశం 50 వేల మెజార్టీతో గెలవబోతున్నారని అన్నారు. ఈ సమావేశంలో తండు నగేష్, జహంగీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వస్తే పేదలకు కష్టాలే



మాడుగులపల్లిలో మాట్లాడుతున్న కంచర్ల

మాడుగులపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేదలకు మిగిలేది కష్టాలేనని నల్లగొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మాడుగులపల్లి మండల కేంద్రంలో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. మాజీ ఎంపీటీసీ రేణుక నరేందర్‌రెడ్డి, వెన్న శ్రవణ్‌రెడ్డి, గాదె వివేక్‌రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పుల్లెంల ఏడుకొండలు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దర్శనం రాంబాబు పాల్గొన్నారు.

కంచర్లకు ముస్లిం మైనార్టీ రైట్స్ మద్దతు

నల్లగొండ టూటౌన్ : బీఆర్ఎస్ పార్టీకి యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ సంస్థ మద్దతు తెలియజేస్తున్నట్లు ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, స్వతంత్ర అభ్యర్థి మహ్మద్ నజీర్ తెలిపారు. నల్లగొండ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడారు. జాఫర్ పటేల్, జాఫర్, అజ్మత్ ఖాన్, జహంగీర్, ఎజాజ్, జావిద్, మౌలానా, రియాజ్, యూనుస్, సలీం పాల్గొన్నారు.

పద్మశాలీల మద్దతు

నల్లగొండ టూటౌన్ : పద్మశాలీల ఆర్థిక అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రాధాన్యత ఇస్తుందని భూపాల్‌రెడ్డి తెలిపారు. స్థానికంగా నిర్వహించిన పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనానికి భూపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డికి పద్మశాలి సంఘం నాయకులు మద్దతు ప్రకటించారు. రాపోలు దత్తగణేష్, జెల్లా భిక్షం, కర్నాటి లింగయ్య, కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి ,శ్రీశైలం, మిర్యాల యాదగిరి, చెరుపల్లి శ్రీనివాస్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి

రామగిరి(నల్లగొండ): బీఆర్ఎస్ పాలనలోనే తిప్పర్తి మండలంలో అభివృద్ధి జరిగిందని కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తిప్పర్తి మండలంలోని తానేదార్‌పల్లి, కంకణాలపల్లి, కాశివారిగూడెం గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మాజీ జెడ్పీటీసీ తండు సైదులుగౌడ్, మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కోన జానయ్య, కరీం, కలీం తదితరులు పాల్గొన్నారు.

నా రాజీనామాతోనే ప్రభుత్వం దిగివచ్చింది



యరగండ్లపల్లిలో మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో తాను రాజీనామా చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి రూ.570 కోట్ల నిధులు విడుదల చేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. సోమవారం తిరగండ్లపల్లి, తమ్మడపల్లి, అజ్జిలాపురం, యరగండ్లపల్లి, కొండూరు, మర్రిగూడ, గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ గద్దర్ నర్సిరెడ్డి, మండల అధ్యక్షుడు ముద్దం నర్సింహగౌడ్, సర్పంచ్‌లు ఐతపాక జంగయ్య, దండేట్కర్ అనసూయఅంజయ్య, సీనియర్ నాయకులు రాందాసు శ్రీనివాస్, మేతరి యాదయ్య, వెంకటంపేట బాలయ్య పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన ఉప సర్పంచ్

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ కాసారం మంగమ్మ సోమవారం కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆమెపాటు కాసారపు నగేష్, కాసారపు శేఖర్, బొంత ఇద్దయ్య, బొంత నరసింహ, కుంచం గిరి, బొంత సైదులు బీఆర్ఎస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

మునుగోడు: మండలంలోని కల్వలపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు సోమవారం మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వార్డు సభ్యుడు కూకుట్ల మల్లేష్, బీఆర్ఎస్ గ్రామ కార్యదర్శి వంటిపాక నర్సింహ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు.

నాంపల్లి : మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 150 కుటుంబాలు నాంపల్లి వైస్ ఎంపీపీ పానగంటి రజనివెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాటం వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు శివరాజు, చంద్రయ్య, లక్ష్మయ్య, లింగయ్య, ఎర్రయ్య, వెంకన్న, సత్తయ్య, రాములు, రాజు తదితరులున్నారు.

మర్రిగూడ : మండలంలోని కొండూరు మాజీ సర్పంచ్ ఊడుగు అంజనమ్మఅంజయ్యతోపాటు పలువురు సోమవారం కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో మునుగోడులో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కొడాల వెంకట్‌రెడ్డి, శ్రీను, యాదయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మర్రిగూడ : శివన్నగూడ గ్రామానికి చెందిన ఆకుల పూలమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న ఆ గ్రామ సర్పంచ్ చిట్యాల సబిత యాదగిరిరెడి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు అందజేశారు. ఆనంద్‌రావు, కె.వెంకటేష్, శేఖర్‌రెడ్డి, వెంకటయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

Format C-1

DECLARATION ABOUT CRIMINAL CASES

Declaration about criminal cases (As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP(Civil) No. 536 of 2011 (Public Interest Foundation &Ors. Vs. Union of India & Anr.)

Name and address of Candidate : **KOMATIREDDY VENKAT REDDY, H.No. 6-2-437, Srinagar Colony, Hyderabad Road, Nalgonda Town & District.**

Name of the Political Party : **INDIAN NATIONAL CONGRESS (INC)**

Name of the Election : **GENERAL ELECTION TSLA-2023**

Name of the Constituency : **92-NALGONDA ASSEMBLY CONSTITUENCY**

I Komatireddy Venkat Reddy a candidate for the Above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

(A) Pending Criminal cases			(B) Details about cases of conviction for criminal offences		
Sl. No.	Name of Court, Case No. & status of the case(s)	Sections of the Acts concerned & brief Description of	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & Punishment imposed offence(s)	Description of offence(s) & Punishment imposed offence(s)
1	JFCM, Nalgonda, Crime No.70/2023 PS Nalgonda I Town Under Investigation.	U/s.504 & 506 IPC Intentional Insult with intent to provoke breach of the peace, Criminal Intimidation.	Special Sessions Judge Court, Nampally, Hyderabad 05.03.2021	U/s.143, 448, 290 R/w.Section 149 IPC Unlawful Assembly, House Trespass and Public Nuisance Fine of Rs.4,200/-	Fine of Rs.4,200/-
2	I ACMM, Nampally, Hyderabad transferred to Special Court of MLAs & MPs, CC 8710/2023 (For renumbering).	U/s.143, 147, 341, 290 R/W.149 IPC Unlawful Assembly, Rioting, wrongful restraint, Public Nuisance	Nil	Nil	Nil
3	Principal JCJ, Jangaon CC 102/2021 (for Notice/ Summons)	U/s.143, 353, 506 R/w. Section 149 IPC Unlawful Assembly, Assault or Criminal force to deter public servant from public duty, Criminal Intimidation	Nil	Nil	Nil
4	JFCM, Huzurnagar, Suryapet District CC No.647/2022 (for transfer to Spl. Court)	U/s.341, 188 R.w.34 IPC Wrongful Restraint, Disobedience to order, Common Intention	Nil	Nil	Nil
5	Hon'ble Spl. JFCM (Excise Court) at Nalgonda Crime No.104/2014 PS Kanagal Under Investigation	U/s.504 IPC, Section 3 (i) (x) of SC ST POA Act Insult, Abusing	Nil	Nil	Nil

Sd/- **KOMATIREDDY VENKAT REDDY,** 92- Nalgonda Assembly Constituency